నర్సరీలో రిపబ్లిక్ డే జెండా ఆకృతి కూర్పు

ప్రజాశక్తి-కడియం

పల్ల వెంకన్న నర్సరీలో రిపబ్లిక్ డే సందర్భంగా మువ్వన్నెల జెండా, ఎర్రకోట, ఆకృతులతో పాటు రిపబ్లిక్ డే అక్షరమాలికను పల్ల వెంకన్న నర్సరీ డైరెక్టర్ పల్ల వెంకటేష్, వినయ్ సందేశాత్మకంగా తీర్చిదిద్దారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఈ ఆకృతిని ఏర్పాటు చేసినట్లు నర్సరీ అధినేత పల్ల సత్యనారాయణమూర్తి తెలిపారు.



పల్ల వెంకన్న నర్సరీలో రిపబ్లిక్ డే కూర్పు

తప్పని ఎదురుచూపులు..!

- భద్రత లేని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు
- సమాన పనికి సమాన వేతనం కరువు
- గృహ నిర్మాణ శాఖలో సిబ్బంది ఇబ్బందులు
- 18 ఏళ్లుగా విధుల్లో వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆపరేటర్లు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఎపి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వర్క్ ఇన్‌స్పెక్టర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కరువైంది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 245 మంది పని చేస్తుండగా రాష్ట్రవ్యాప్తంగా 2,300 మంది ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారా భర్తీ అయ్యి 18 సంవత్సరాలుగా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్నారు. రూ.16,400 వేతనంగా ఇస్తున్నప్పటికీ పెరిగిన ధరలతో పోల్చుకుంటే ఏ మాత్రం సరిపోని పరిస్థితి ఏర్పడింది. దీంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికయినా పర్మినెంట్ అవుతామనే ఆశతో పని చేస్తున్నప్పటికీ భవిష్యత్తుపై బెంగతో ఆందోళన చెందుతున్నారు. జాబ్‌ఛార్ట్‌లో భాగంగా లబ్ధిదారుల గుర్తింపు, ఆన్‌లైన్లో వివరాలు నమోదు, జియో ట్యాగింగ్ వంటి పనులను సచివాలయాల్లో ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లతో పాటు వీరు కూడా చేస్తున్నారు.


గృహ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న సిబ్బంది (ఫైల్ ఫోటో)

రెగ్యులర్ ఆశతో ఎదురుచూపులు

2004లో అప్పటి సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. గడువులోగా పూర్తి చేయాలనే లక్ష్యంగా ఔట్ సోర్సింగ్ కింద వర్క్ ఇన్‌స్పెక్టర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించారు. ప్రారంభంలో రూ.4,500 వేతనంతో విధుల్లో చేరారు. ప్రస్తుతం రూ.16 వేలకు మించి ఇవ్వడం లేదు. జీతాలు తక్కువైనా ఏదో ఒకరోజు ప్రభుత్వం రెగ్యులర్ చేయకపోదా అన్న ఆశతో గత 18 ఏళ్లుగా గృహ నిర్మాణ శాఖలో వీళ్లు పని చేస్తున్నారు. లబ్ధిదారుల ఎంపిక తరువాత వారి వివరాలు సేకరించడం, జియో ట్యాగింగ్ చేయడం, ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేసి లాగిన్‌కు అప్‌లోడ్ చేయడం, ఇంటి నిర్మాణాలకు కొలతలు ఇచ్చి పనులు మొదలయ్యేలా చూడడం వర్క్ ఇన్‌స్పెక్టర్ల ప్రధాన పనిగా మొదట్లో ఉండేది. లబ్ధిదారుని వివరాలు ఆన్‌లైన్, బిల్లులు అప్‌లోడ్ చేయడం వంటి పనులు డేటా ఎంట్రీ ఆపరేటర్లు చేసేవారు. సచివాలయ ఉద్యోగులు వచ్చిన తర్వాత వీరికి పని తగ్గించారు. సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత తమ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని ఈ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్‌ను నియమించారు. లబ్ధిదారుడి వివరాలను వార్డు వాలంటీర్ తీసుకొస్తారు. జియో ట్యాగింగ్, కొలతలు ఇవ్వడం, ఎం-బుక్ రికార్డు చేయడం వంటి పనులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చేస్తుండగా ఆ వివరాలను డిజిటల్ అసిస్టెంట్లు ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేయాలని గత ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. ఈ నేపథ్యంలో వర్క్ ఇన్‌స్పెక్టర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లిందనే ఆవేదన అందరిలోనూ వ్యక్తం అవుతోంది.

సమాన వేతనం లేదు

రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్నప్పటికీ సమాన పనికి సమాన వేతనం వీరికి అందడం లేదు. అందుకే కొన్నేళ్లుగా కనీస వేతనాలు అందించాలని సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఈ ప్రభుత్వమైనా తమ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్పొరేషన్‌లో ఉద్యోగ విరమణ పొందినవారి స్థానంలో సచివాలయ సిబ్బందిని ఇంజనీరింగ్ అసిస్టెంట్, వార్డ్ ఎమినిటీ సెక్రటరీలను మినహాయించి కార్పొరేషన్లలోనే చాలా ఏళ్లుగా పని చేస్తున్న అనుభవం కలిగిన ఎఇ, ఎంఐసి, డబ్ల్యుఐలను నియమించాల్సిందిగా వారు డిమాండ్ చేస్తున్నారు. ఖాళీలను సీనియారిటీని బట్టి డిఇఒలకు జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించాలని కోరుతున్నారు.



ఉద్యోగ భద్రత లేదు

అనేక సంవత్సరాలుగా గృహ నిర్మాణ సంస్థలో తక్కువ వేతనాలతో పని చేస్తున్నాం. ఏ ప్రభుత్వం వచ్చినా ఉద్యోగ భద్రతపై నోరు మెదపడం లేదు. గతంలో సిఎం జగన్ ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు వారి ప్రభుత్వం వచ్చాక అందరినీ రెగ్యులరైజ్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారు. కానీ హామీను నిలబెట్టుకోలేకపోయారు. కూటమి ప్రభుత్వం స్పందించి మాసమస్యలను తక్షణమే పరిష్కరించాలి.

ఇ.చినబాబు, చైర్మన్,
ఎపి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ జెఎసి.



సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

గృహనిర్మాణ సంస్థ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఇప్పటి వరకు ఆదేశాలను అమలు పరచలేదు. ఇప్పటికే మేమంతా వయసు పైబడి ఇతర ఉద్యోగ అవకాశాలకు అర్హత కోల్పోయి ఉన్నాం. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగ భద్రత కల్పించి మా కుటుంబాలను రోడ్డున పడకుండా కాపాడాలి.

- ఉషా నాయుడు, డేటా ఎంట్రీ ఆపరేటర్, కాకినాడ



సంక్షేమ పథకాలు అమలు చేయాలి

ఆప్కోస్ ద్వారా ఎంపిక అవ్వడం వల్ల మా కుటుంబాలకు వచ్చే సంక్షేమ పథకాలన్నీ నిలిపివేస్తున్నారు. ప్రభుత్వం అందించే పథకాలను పునరుద్ధరించాలి. హెల్త్ కార్డులు మంజూరు చేయాలి. కూటమి ప్రభుత్వం తక్షణం స్పందించి ఉద్యోగులను ఆదుకోవాలి.

- సిహెచ్.ప్రశాంత్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్, పిఠాపురం.

అందుబాటులోకి రైతు బజార్

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్దనున్న రైతుబజారును శనివారం ఎంఎల్ఎ అయితా బత్తుల ఆనందరావు పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయల సాగు రైతులు తమ ఉత్పత్తులను తాజాగా వినియోగదారులకు గిట్టు బాటు ధరలకు విక్రయించు కునేందుకు వీలుగా స్థానిక రైతు బజార్లు పున: ప్రారం భించామన్నారు. గతంలో సిఎ నారా చంద్రబాబు అంకురార్పణ చేసిన రైతుబజార్లు స్థానికంగా లంక ప్రాంతాలు లేకపోవడంతో కూరగాయలు సాగు చేపట్టక నిలిచిపోయిందన్నారు. ప్రస్తుతం ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట, పి గన్నవరం తదితర ఎనిమిది మండలాలకు చెం దిన కూరగాయల సాగు రైతులను తీసుకుని వచ్చి స్థానికంగా 55 కూరగాయలు దుకాణాలను ఏర్పాటు చేశామన్నారు. వీరు ప్రతి రోజూ రైతు బజారుకు ఉదయాన్నే సరుకుల సహా చేరుకు నేందుకు వీలుగా ఆర్‌టిసి బస్సు సౌలభ్యం కల్పించామన్నారు. రైతులకు వినియోగదా రులకు అనుసంధానంగా కూర గాయలు, చేపలు, రొయ్యలు, పీతలు, చికెన్, మటన్, బియ్యం, కిరాణా వంటి అన్ని రకాలు దుకాణాలను ప్రారంభిం చుకోవ డం సంతోషదాయ కమన్నారు. అదేవిధంగా స్వ యం సహాయక సంఘాల ఉత్పత్తులు విక్రయించు కునేం దుకు స్టాల్స్ ను కేటాయించామన్నారు. రైతులకు అన్ని విధాలుగా సౌకర్యాలను కల్పించామన్నారు. జెసి టి.నిషాంతి మాట్లాడుతూ కలెక్టర్ వారి ఆదేశాల మేరకు స్థానిక రైతు బజార్ ను పూర్తి సౌక ర్యాలు కల్పన ద్వారా పునరుద్ధరించామన్నారు. పార్కింగ్ వసతులు మరుగుదొడ్లు షాపులు నవీనీకరణ వంటి పనులు చేపట్టి ప్రారంభించామన్నారు. ఇకపై రైతులు తాము పండించిన కూరగాయలను విని యోగదారులకు నేరుగా విక్రయించుకో వచ్చునని తెలిపారు. ఈ బజార్ రైతులకు, వినియోగ దారులకు మధ్య నడు స్తుందని మధ్యవర్తుల జోక్యం ఉండదన్నారు. రైతులు, వినియోగదారులు ఇద్దరూ మధ్యవర్తుల దోపిడీకి గురికాకుండా ఈ పద్ధతిని ప్రభుత్వం ఆచర ణలోకి తెచ్చిందన్నారు. అందువలన వ్యవసాయ ఉత్పత్తులు తాజాగా, అందుబాటులో లభిస్తా యని రైతులు కూరగా యలను తమ పొలంలో స్వయంగా పండించి విక్రయించటం ద్వారా దళారుల ప్రభావం లేకపోవటం వలన ఇతర కూరగాయల మార్కెట్లలో ధరల కంటే రైతు బజారు మార్కెట్‌లో ధరలు తక్కు వగా ఉండేందు కు సహాయ పడుతుందన్నారు. రైతు బజా రు పునరుద్ధరణకు సహకరించిన ప్రజాప్రతి నిధులు అధికారులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.మాధవి, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మెట్ల రమణ బాబు, జిల్లా ఉద్యాన అధికారి బివి.రమణ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, ఎ.జయ వెంకట లక్ష్మి, తహాశీల్దార్ అశోక్, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

పేదలకు వైద్యసేవలు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - కొత్తపేట

పేదలకు మెరుగైన సేవలు అందిం చేందుకు ప్రభుత్వం తరుపున చేయాల్సిన కృషి చేస్తానని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో శనివారం జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు తగు చర్యలు తీసుకుంటామని వివరించారు. అలాగే నూతనంగా ఏర్పాటు అయిన ఈ కమిటీ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ ప్రక్రియలో భాగంగా ఆసుపత్రికి వచ్చే రోగుల అవసరార్థం అవసరమైన వసతులు కల్పించేందుకు దాతల నుంచి రూ.5 లక్షల విరాళాలు సేకరించి ఇస్తానని ఎంఎల్ఎ ప్రకటించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంఎల్ఎ సత్యానందరావు

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం


సీనియర్ సిటిజన్ ఓటర్లను సన్మానించిన కలెక్టర్

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైందని పలువురు అన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా అవగాహనా కార్యక్రమాలు, సీనియర్ ఓటర్లకు సత్కారాలు నిర్వహించారు. పలుచోట్ల వ్యాసరచన, రంగోలి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. **అమలాపురం:** ప్రజాస్వా మ్యానికి పునాది ఓటు హక్కు అని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. స్థానిక భట్లపాలెం బివిసి ఇంజినీరింగ్ కళాశాలలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం(ఎన్‌విడి) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిడవిల్లాలంటే అర్హులైన వారంద రూ ఓటు హక్కును విని యో గించు కోవాలన్నారు. జెసి మాట్లాడుతూ టి.నిషాంతి మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిర క్షించుకోవాల్సిన భాధ్యత ఓటర్లందరిపై వుందన్నారు. ఎన్నికల సంఘం 40 శాతం అంగవైకల్యం, వృద్ధుల కొరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి వద్ద ఓటింగ్ సౌలభ్యాన్ని 2024 ఎన్నికల్లో తీసుకొ చ్చింద న్నారు. అనంతరం సీనియర్ సిటిజెన్ ఓటర్లను సన్మానించి యువ ఓటర్లకు ఫొటో ఓ టర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జె.రామారావు, తహాశీల్దార్ అశోక్, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. జాతీయ ఓటర్లు దినోత్సవాన్ని పురస్క రించుకొని శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయం నుంచి గడియారపు స్తంభం సెంటర్ వరకు నిర్వహించిన త్రీ కే రన్ స్థానిక కలెక్ట రేట్ వద్ద జెసి టి.నిషాంతి ప్రారంభించారు. అనంతరం త్రీ కే రన్ లో ఆమె పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ మాధవి, మున్సిపల్ కమిషనర్ రాజు, వాకర్స్ క్లబ్ అధ్యక్షులు బోణం సత్యవరప్రసాద్, ప్రొఫెసర్ గోకరకొండ నాగేంద్ర, రంకిరెడ్డి కాశీ విశ్వనాథ్, కిమ్స్, రెవెన్యూ సిబ్బంది, విద్యాసంస్థల విద్యార్థులు, బివిసి విద్యాసంస్థల విద్యార్థులు, స్థానిక పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. **ఆలమూరు:** అన్ని గ్రామాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. మడికి ఎంపిపి ప్రధాన పాఠశాలలోను, సూర్యారావుపేట పంచాయతీ వద్ద రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. డిప్యూటీ తహాశీల్దార్ సుబ్బరాజు, టిడిపి గ్రామ అధ్యక్షుడు దొండపాటి సుబ్బరాజు, టిడిపి నేతలు కొత్తపల్లి కష్ణ, ఈదర రమేష్, జనసేన నేత కొత్తపల్లి నగేస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వృద్ధ ఓటర్లకు సన్మానించారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు వెంకటరత్నం, హరే రామ్, బిగుమస్తా సుబ్రహ్మణ్యం, విఆర్‌ఒలు వెంకట్, కొండలరావు, సుదర్శన్, హెచ్‌ఎం రామచంద్రరావు, నేతలు తదితరులు పాల్గొన్నారు. **రాజోలు:** మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం లోని వివేకానంద ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓటు ప్రాధాన్యం తెలియజేసేందుకు ఎన్‌విడి(నేష నల్ ఓటర్స్‌డే)ఆకారంలో మానవహారంగా ఏర్పడి అవగాహన కల్పించారు. స్కూల్ కరెస్పాండెంట్ పివివి.వరప్రసాద్ మాట్లాడుతూ ఓటు హక్కు, ప్రజాస్వామ్య వ్యవస్థ పైవిద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** ఓటరు దినోత్సవాన్ని స్థానిక మహాత్మా గాంధీ జూనియర్ కాలేజీ లో తహాశీల్దార్ టి.రాజేశ్వరరావు ఆధ్వర్య ంలో నిర్వహించారు. ర్యాలీ అనంతరం వద్ద ఓటర్ల ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో , ఎంపిడిఒ వెంకట్ రామన్, ఎంఇఒలు ప్రసాద్ సాహెబ్, రెవెన్యూ, సచివాలయం, కళాశాల సిబ్బంది పాల్గొ న్నారు. **కొత్తపేట:** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేటలోని విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన సమావేశంలో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, ఆర్‌డిఒ శ్రీకర్ పాల్గొన్నారు. అనంతరం అధిక సార్లు ఓటు హక్కు వినియోగించుకొన్న సీనియర్ సిటిజన్‌లను, వికలాంగ ఓటర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **కాట్రేనికోన:** చెయ్యేరు శ్రీనివాసా అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవము సందర్భంగా ఎన్ఎస్ఎస్ అధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎమ్. శ్రీనివాస కుమార్, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డివిఎన్ఎస్.వర్మ, కళాశాల పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా స్థానిక సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కాట్రేనికోన తహసీల్దార్ పి.సునీల్ కుమార్ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. అనంతరం మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ జి.సత్యవేణి, సెక్రటరీ ఎం .నాగరాజు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** ఈదరాడ హైస్కూల్లో ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ చుట్టగుల్ల లక్ష్మి పాల్గొని ఓటు హక్కుపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి పిఎస్ఎన్‌కె.రాజు, హెచ్‌ఎం సాయిబాబా, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** స్థానిక తహాశీల్దార్ కార్యాలయ సిబ్బంది,నగర పంచాయతీ సిబ్బంది, పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు అభివృద్ధి అధికారిని బి.శాంతి కుమారి, సహ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, తహాశీల్దార్ ఎంవి.సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నార. అనంతరం విద్యార్థులకు నిర్వహించన వ్యాసరచన, వక్తృత్వం, ముగ్గులు ఫోటోలు నిర్వహించి విజేతలకు బహుమతులు మరియు వెలగపూడి వారు మంజూరు చేసిన సర్టిఫికెట్స్ ను ప్రదానం చేశారు. కార్యక్రమంలో పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కన్నిడి వెంకటేశ్వరరావు, బాలుర , బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** మండలంలోని పలు గ్రామాల్లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. కపిలేశ్వరపురం దేవి సెంటర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థినిలకు నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడారు. తొలుత విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. గ్రామాలకు చెందిన సీనియర్ సిటిజెన్లను సత్కరించారు . అలాగే అంగర జెడ్పి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. **రావులపాలెం:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో తహాశీల్దార్ బిఎం.ముక్తేశ్వరరావు, ఎస్ఎంసి ఛైర్మన్‌లు నందం వీరవెంకట సత్యనారాయణ పాల్గొన్నారు. కళాశాలలో విద్యార్థులకు క్విజ్, ఎస్సే రైటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గులు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఓటు హక్కు ఎక్కువ సార్లు వినియోగించుకొన్న ఓటర్లను సత్కరించారు. అలాగే పొడగట్లపల్లి ఓరియంటల్ ఉన్నత పాఠశాల, రావులపాడు ప్రాథమికోన్నత పాఠశాల, ఈతకోట, గోపాలపురం, వెదిరేశ్వరం, దేవరపల్లి ఉన్నత పాఠశాలలో ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. **ఉప్పలగుప్తం:** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహాశీల్దార్ వివిఎస్.దివాకర్ ఆధ్వర్యం లో ప్రజా ప్రతినిధులు అధికారులు విద్యార్థులు రాజకీయ నాయకులతో గొల్లవిల్లి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. . కార్యక్రమంలో సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఎంపిడిఒ పిఆర్‌సి.రాజ్ కుమార్,డిటి, సుబ్రహ్మణ్యం,ఆర్ఐ, జి.ప్రమీల తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా రామచంద్రపుర నియోజకవర్గంలో నెం.42 అసెంబ్లీ నియోజక వర్గ ఓటరు నమోదు అధికారి, ఆర్‌డిఒ డి.అఖిల ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్లను సన్మానిం చారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమం లో ఓటర్లతో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ఓటరు నమోదు అధికారి తహాశీల్దార్ ఎం.సావిత్రి, మునిసిపల్ కమిషనర్ నాయుడు, డిప్యూటీ తహాశీల్దార్, మాధురి, తహాశీల్దార్ కార్యాలయ సిబ్బంది, మునిసిపల్ కార్యాలయ, వార్డు సచివాలయ సిబ్బంది, మున్సిపల్ , సెయింట్ అండ్ గ్లోరియా విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



కాట్రేనికోనలో అవగాహనా ర్యాలీ



రామచంద్రపురంలో ఓటర్ల దినోత్సవ ర్యాలీ




రావులపాలెం డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న తహాశీల్దార్


ఈదరాడ హైస్కూల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న సర్పంచ్ లక్ష్మి


విశ్వేశ్వరాయపురంలో ఎన్‌విడి ఆకారంలో విద్యార్థులు

కార్టూన్ 'నిజం'



గ్రామీణ వైద్యులను ప్రభుత్వం ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపి, పిఎంపి వైద్యులను ప్రభుత్వం గుర్తించి వారిని ప్రోత్సహించాలని సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు కోరారు. గొల్లవిల్లిలో శనివారం కోనసీమ ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మండల శాఖ 44వ వార్షికోత్సవాన్ని వజ్రపు రాంబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు నంగవరంలో నంగవరంలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ భవనాన్ని పూర్తి చేసేందుకు ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్ఎంపి వైద్యులు చెరుకూరి వెంకట్రావు జ్ఞాపకార్థం మండలంలోని సీనియర్ ఆర్ఎంపి, పిఎంపి వైద్యులను అసోసియేషన్ తరపున స్థానిక సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ, అసోసియేషన్ సభ్యులు సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఆర్‌పిడబ్ల్యుఎ మండల అధ్యక్షులు గంజా సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బద్రి వెంకటేశ్వరరావు,కె ఆర్ పి డబ్ల్యు ఎ కార్యదర్శి మహమ్మద్ రఫీ,సభ్యులు విటిఎన్ మురళి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్ఎంపి, పిఎంఎలను సత్కరించిన సర్పంచ్‌లు చిన్నవరాజు, శ్రీదుర్గ

27 నుంచి మొబైల్ బాల ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి -మామిడికుదురు

పలు చోట్ల మొబైల్ బాల ఆధార్ క్యాంపులు ఈ నెల 27వ తేదీ నుంచి 30 వతేదీ వరకు ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఒ కె.వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 0 నుంచి ఐదేళ్ల వయస్సు గల చిన్నారుల వరకు ఆధార్ నమోదుకు స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల్లో బాల ఆధార్ కేంద్రాలు నిర్వహిస్తున్నామన్నారు. 27న లూటుకుర్రు మెయిన్ అంగనవాడీ సెంటర్, 28న ఆదుర్రు గరువు , 29న మగటపల్లి మెయిన్, 30న గోగనమఠం పల్లెపాలెంలో బాలఆధార్ క్యాంపులు నిర్వహిస్తారని ఎంపిడిఒ, ఐసిడిఎస్ అధికారులు తెలిపారు.

ఢిల్లీలో గణతంత్ర వేడుకలకు గొల్లవిల్లి విద్యార్థి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో జరిగే పరేడ్ లో గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి మదిరి తనుష్ తేజ పాల్గొంటున్నట్టు హెచ్‌ఎం ఎల్.రాణి శనివారం తెలిపారు. ఢిల్లీలో జరిగే పరేడ్ లో ఎపి సకటం ఏటి కొప్పాక బొమ్మలతో ముస్తాబైన సకట నృత్య ప్రదర్శనలో రాష్ట్ర కళా సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రధాన నృత్య తారాగణంలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థి తనుష్ తేజ పాల్గొనడం తమకు గర్వకారణం అన్నారు.


తునుష్ తేజ

సాగునీరు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - ఆలమూరు

రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యమని ఆలమూరు నీటిపారుదల సంఘం అధ్యక్షులు వైట్ల గంగరాజు అన్నారు. పంట కాలువలు మూసుకుపోయి పేరుకుపోయిన చెత్తతో రైతులకు సకాలంలో నీరు అందక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని ఆయన కాలవల్లో పేరుకుపోయిన చెట్లను, గుర్రపు డెక్కలను శుభ్రపరిచే విధంగా దగ్గరుండి శనివారం చర్యలు చేపట్టారు.

అమలు కాని సూపర్ సిక్స్ పథకాలు

ప్రజాశక్తి - అమలాపురం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు, ఇచ్చిన హామీలలో ఒక పెన్షన్ తప్ప ఏ ఒక్క హామీ అమలు పరచలేదని కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు విమర్శించారు. అంబేద్కర్ కోనసీమ కలెక్టర్ ఆఫీసు ఎదురుగా శనివారం చిట్టిబాబు ఆధ్వర్యంలో పిసిసి పిలుపుమేరకు థాలి బజావో పేరిట ప్లేట్లు గరిటెలతో మోగిస్తూ నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ త్వరలో ప్రతి నియోజకవర్గంలో థాలి బచావో కార్యక్రమాలు చేస్తామని, ప్రజలకి కూటమి బూటకపు హామీలు నెరవేర్చలేదని నిరసన కార్యక్రమం ద్వారా తెలియపరుస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ అయితాబత్తుల సుభాషిణి, అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి, మమ్మిడివరం నియోజకవర్గ కోఆర్డినేటర్ పాలెపు ధర్మారావు, నాయకులు ముషణి రామకృష్ణారావు, ఎపిసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, మహమ్మద్ ఆరిఫ్, పిసిసి మెంబర్ మాచవరపు శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నేరాలు ఘోరాలు

రూ.30 లక్షల విలువైన సొత్తు చోరీ

ప్రజాశక్తి - రాజోలు

రాజోలు సత్తిరాజు వీధిలో భారీ చోరీ జరిగింది. తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు బంగారం, వెండి, నగదు దొంగిలించారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజోలు సత్తిరాజు వీధిలో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు గెల్లి బాపన్న గుప్త ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల నిమిత్తం కుటుంబ సభ్యులతో కలసి ఈ నెల 20న అస్సాంకు వెళ్లారు. 24 వ తేదీ శుక్రవారం పని మనిషి ఇల్లు శుభ్రం చేసేందుకు గేటు తీయగా ఇంటి తలుపులు పగుల గొట్టి ఉన్నట్లు గుర్తించి ఇంటి యజమానికి సమాచారం అందించింది. వారు శుక్రవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తలుపులు బద్దలగొట్టి లోపల ఉన్న పెట్టెలో 45 కాసుల బంగారం, ఐదు కేజీల వెండి, రూ.30 వేలు నగదు దొంగిలించారని ఇంటి యజమాని గుప్తా పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలాన్ని రాజోలు సిఐ నరేష్ కుమార్, ఎస్ఐ బి.రాజేష్ కుమార్ పరిశీలించారు. క్లూస్, టీమ్, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి ఆధారాలు సేకరించారు. దొంగలు ప్రహరీ గోడ దూకి లోపలికి ప్రవేశించారని, దొంగతనం చేసి అక్కడి నుంచి మాతాజీ ఆశ్రమం వైపు వెళ్లినట్లు డాగ్ స్క్వాడ్ కదలికలను బట్టి పోలీసులు నిర్ధారణకు వచ్చారు.

గుర్తు తెలియని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - రావులపాలెం

మండల పరిధి రావులపాలెం గౌతమి గోదావరి బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు శనివారం పోలీసులు తెలిపారు. వివరాలు ఇవి.. గౌతమి గోదావరి బ్రిడ్జి వద్ద సుమారు 35 సంవత్సరాల వయస్సు గల పురుషుని మతదేహం ఉందని, మృతుడు ఎరుపురంగు షర్టు, అపోలో టైర్ కంపెనీ టీ షర్టు, నలుపురంగు ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు. మృతదేహం బంధువులు గుర్తు పట్టేందుకు కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మతుడు వివరాలు తెలిసినవారు ఎస్‌హెచ్ఒ సెల్ నెంబర్‌కు 9440796567 సమాచారం అందించాలన్నారు. స్థానిక పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మామ చేతిలో అల్లుడు హతం

ప్రజాశక్తి - కడియం

కడియం మండలం కడియపులంకలో మామ చేతిలో అల్లుడు హతమైనట్లు, భార్య, అత్త పాత్రలపై దర్యాప్తులో తేలనుందని కడియం సిఐ ఎ.వెంకటేశ్వరరావు తెలిపారు. దీనికి సంబంధించి సిఐ వివరాలను వెల్లడిస్తూ కోరుకొండ గ్రామానికి చెందిన శ్రీరంగం సూర్య వెంకట గణేష్ (36) రెండేళ్లుగా తన భార్య మాధవి, వారి ఇద్దరు పిల్లలతో కడియపులంక పాత రామాలయం వీధిలోని ఒక ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. వ్యసనాలకు బానిసైన గణేష్ తరచూ మద్యం సేవించి భార్యతో గొడవ పడుతుండేవాడని తెలిపారు. ఈ నెల 4న ఇంటి నుంచి వెళ్లిన గణేష్ 24వ తేదీ రాత్రి వచ్చి మరోసారి భార్యతో గొడవ పడినట్లు తెలిపారు. అదే సమయంలో ఆ ఇంట్లో తన భార్యతో పాటు అత్త నాగమణి, మామ సత్తిబాబు ఉన్నారని డబ్బులు విషయమై భార్యాభర్తల మధ్య ఏర్పడిన వివాదంతో అత్తమామలు, భార్య కర్రతో గణేష్ కాళ్లు, తలపై కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడని తెలిపారు. చికిత్స నిమిత్తం కడియం సిహెచ్‌సికి తరలించగా గణేష్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారని సిఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు కడియం పోలీసులు తెలిపారు.

విద్యార్థిని మిస్సింగ్ కేసు నమోదు

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలిక శనివారం మధ్యాహ్నం నుండి కనపడటం లేదని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్టు తాళ్లపూడి ఎస్‌ఐ టి.రామకృష్ణ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం తాళ్లపూడికి చెందిన బొమ్మాలి వైష్ణవి శనివారం బయటకి వెళ్లి తిరిగి రాలేదని తల్లిదండ్రులు త్రినాథ్, బబ్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

పురుగు మందు తాగిన ఇద్దరు మృతి

ప్రజాశక్తి - గొల్లప్రోలు, ముమ్మిడిరం

పట్టణానికి చెందిన రాజనాల వెంకన్న(40) పురుగుల మందు తాగి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ఇవి.. గొల్లప్రోలు నగర పంచాయతీకి చెందిన రాజనాల వెంకన్న వ్యవసాయ దారుడు. అతను కొంతకాలంగా మద్యానికి బానిసై ఉండటంతో అతని తల్లిదండ్రులు, భార్య మందలిం చారు. దీంతో మన స్తాపానికి గురియైన అతను మంగళవారం తన ఇంటి వద్ద పురుగుల మందు తాగా డు. వెంటనే కుటుంబీకులు కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఆరోగ్యం విషమించడంతో మృతి చెందాడు. అతని చిన్న కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎన్.రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముమ్మిడివరం పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ ఒక యువకుడు ఆసుపత్రిలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు క్రాప చింతలపూడిపాలెం గ్రామానికి చెందిన మధుర గోపాలకృష్ణ (27) గత బుధవారం పురుగుల మందు తాగాడు. బంధువులు అమలాపురంలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ మేరకు హెచ్‌సి ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పశువులను తరలిస్తున్న వ్యాన్ సీజ్ : వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

చందుర్తి జంక్షన్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా పశువులతో ఉన్న వాహనాన్ని పట్టు కున్నారు. పశువులను తరలిస్తున్న దాలివలస గ్రామానికి చెందిన మేడిశెట్టి తాతారావుపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

ఇఒకు పలువురి పరామర్శ

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు నూకాంబిక అమ్మవారి దేవస్థానం ఇఒఉండవల్లి వీర్రాజు చౌదరి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో మండల పరిధిలో పలువురు ప్రతినిధులు, నాయకులు ఇఒ వీర్రాజు చౌదరిని శనివారం పరార్శించారు. వీర్రాజు మాతృమూర్తి చిత్రపటానికి సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి విచ్చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

'ప్రయివేటు'కు అడ్డుకట్ట పడేదెప్పుడో..!

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రయివేటు ట్రావెల్స్ ఏజెన్సీలకు ఇప్పట్లో కళ్లెం పడే పరిస్థితి కానరావట్లేదు. ఫలితంగా ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. పండుగకు ఇంటికి వచ్చి తిరిగి ఉపాధి ప్రాంతానికి పోయేవారు కొందరైతే... ఉపాధిని వెతుక్కుంటూ వెళ్లేవారు మరికొందరు. ఇలాంటి వారి అవసరాలను ఆసరాగా చేసుకుని ప్రయివేటు ట్రావెల్స్ యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నాయి. అధిక ఛార్జీలు మాట అలా ఉంచితే... ప్రయాణికుల ప్రాణాలకు భరోసా ఇవ్వలేని పరిస్థితి జిల్లాలో నెలకొంది. జిల్లాలో జరిగిన రెండు ప్రయివేటు బస్సుల ప్రమాదాలే దీనికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. తూర్పుగోదావరి జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం ఆర్ట్స్‌కాలేజీ వద్ద ప్రయివేటు బస్సు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటన మరువక ముందే కాతేరు సమీపంలోని గామన్ బ్రిడ్జిపై కావేరి ట్రావెల్స్ బస్సు బోల్తా పడి ఒకరు మృతి చెందారు. రెండు కాళ్లూ కోల్పోయి ఒకరు, వెన్ను విరిగి మరొకరు, లేవలేని గాయాలతో ఇంకొకరు ఇలా మరో ఐదుగురు మంచానికే పరిమితమయ్యారు. ఇంకో 15 మంది గాయపడి సొంతంగా వైద్యం చేయించుకుంటున్నామని వారి వారి ప్రాంతాలు వెళ్లిపోయారు. ఈ రెండు ఘటనల్లోనూ డ్రైవర్ మద్యం మత్తులో ఉండటం, వాహనాలను వేగంగా నడపడమే కారణమని సుస్పష్టం. అయినా వారిపై నేటికీ సరైన చర్యలు తీసుకోకపోవడం వ్యవస్థలో లోపాలను ఎత్తి చూపుతున్నాయి.

సంక్రాంతి పండుగ నేపథ్యంలో జిల్లాకు రాకపోకలు పెరిగాయి. ఆర్‌టిసి ప్రత్యేక సర్వీసులు వేసినా చాలని పరిస్థితి. ఈ పరిస్థితినే ప్రయివేటు ట్రావెల్స్ యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నాయి. ఏటా ఇదే పరిస్థితి ఉన్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు ఎక్కడా లేవు. లిఖిత పూర్వక ఫిర్యాదులు ఏవీ రాలేదని, వస్తే చర్యలు తీసుకుంటామని చెప్పి వారు తప్పుకుంటున్నారు. అంతేకాకుండా పండుగ సమయాల్లో ప్రయివేటు ట్రావెల్స్ యాజమాన్యాలు కాలం చెల్లిన బస్సులను రోడ్డుపైకి తీసుకొస్తున్నాయి. బహిరంగంగానే వీటిని వీధులపైకి తెస్తున్నా చర్యలు తీసుకునే నాథుడే కానరావట్లేదు. అడ్డుకట్ట వేయాల్సిన రోడ్డురవాణా సంస్థ అధికారులు కేవలం హెచ్చరికలకే పరిమితమవుతున్నారు. దీంతో ప్రయాణికులు అధికంగా చెల్లించడంతో పాటూ ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.

వినియోగదారులపై సర్దు'పోటు'

ప్రభుత్వాలు మారినా ప్రజలకు విద్యుత్ సర్దు'పోటు' మాత్రం ఆగట్లేదు. శీతాకాలంలోనూ విద్యుత్ బిల్లులు వేడిని పుట్టిస్తున్నాయి. ముట్టుకుంటేనే షాక్ కొడుతున్నాయి. తాజాగా జనవరి బిల్లులో ఎఫ్‌పిపిఎ 3 పేర మరో బాదుడుకు ప్రభుత్వం తెరలేపింది. విద్యుత్ ఛార్జీలు పెంచబోమంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నీటి మూటలే అని మరోమారు తేటతెల్లం అయ్యింది. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనూ వరుసగా మూడు దఫాలు సర్దుబాటు ఛార్జీలు విధించడంతో ప్రజలుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలు కంటే ప్రభుత్వం వడ్డించే కొసరు ఛార్జీలె అధికమవ్వడంతో ప్రజలంతా తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. వారి ఆగ్రహం త్వరలోనే మరో విద్యుత్ ఉద్యమానికి

గోదారి గలగలలు

దారితీసే పరిస్థితులు లేకపోలేదనేది పలువురి అభిప్రాయం. ఇప్పటికే విద్యుత్ ఛార్జీలపై వామపక్షాలు ఆందోళనకు దిగాయి. వీరి ఆందోళనకు చాలాచోట్ల ప్రజల మద్దతు కూడా దక్కింది. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరుస్తుందో... లేదా ప్రజాగ్రహానికి బలవుతుందో చూడాలి.

సిఐటియు ఖాతాలో మరో కార్మిక విజయం

కార్మికుల పక్షాన సమరశీల పోరాటాలను నిర్వహిస్తున్న సిఐటియు కార్మిక సంఘం ఖాతాలో మరో విజయం తాజాగా నమోదైంది. ఏలేశ్వరంలో జేడిపిక్సల్ పరిశ్రమ లాకౌట్ నేపథ్యంలో కార్మికులు ఆందోళన బాట పట్టిన విషయం విదితమే. ఈ ఆందోళనకు సిఐటియు నాయకత్వం వహించింది. గడిచిన ఆరునెలలుగా సమరశీల పోరాటాన్ని నిర్వహించింది. ఒక దశలో నాయకులను అక్రమ అరెస్టులు చేసినా కార్మికులు సంఘటితంగా ఉండి ప్రజాప్రతినిధుల ఇంటి ముందు సైతం ఆందోళనలు చేశారు. ఈ నేపథ్యంలో దిగొచ్చిన యాజమాన్యం కార్మికులకు బెనిఫిట్స్ ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఎట్టకేలకు పరిహారం చెల్లిస్తామని అంగీకరించింది.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



సాకుర్రులో ఆనంద్ కుటుంబానికి సాయం అందజేస్తున్న సర్పంచ్ తదితరులు

ప్రజాశక్తి - యంత్రాంగం

అనారోగ్యం కొందు వ్యక్తులు బాధపడుతున్నారు. బాధిత కుటుంబాలకు పలువురు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. వివరాలు ఇవి..

అమలాపురం రూరల్: సాకుర్రు గ్రామం పేద కుటుంబానికి చెందిన గుత్తుల ఆనంద్ బాబు తండ్రి సత్యనారాయణ గుండె చికిత్స నిమిత్తం ఆ కుటుంబానికి శెట్టిబలిజ హెల్పింగ్ హాండ్స్ గ్రూపు శనివారం రూ.85 వేలు సాకుర్రు గ్రామ సర్పంచ్ గుత్తుల చిరంజీవి రావు చేతుల మీదుగా చేశారు. గ్రూపు ద్వారా రూ.75 వేలు, అలాగే హైదరాబాద్ కు చెందిన గుత్తుల మీరాకుమార్ జిఎంకె చారిటబుల్ ట్రస్ట్ నుంచి రూ.10 వేలు మొత్తం రూ.85వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో గ్రూప్ పెద్దలు చెల్లుబోయిన శ్రీనివాసరావు, కౌన్సిలర్స్ గొవ్వాల రాజేష్, దొమ్మేటి రాము, నడిపూడి సర్పంచ్ చెల్లుబోయిన నాని, నాయకులు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** బాధిత కుటుంబానికి సాయం గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు శనివారం ఆర్థిక సాయం, నిత్యావసరాలు అందజేశారు. ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురైన మండలంలోని పెదపళ్ళకి చెందిన బుడపర్తి శ్రీను అనారోగ్యానికి గురయ్యారు. వృత్తిరీత్యా రజకులు కావడంతో శ్రీను వైద్య ఖర్చులకు ఆర్థిక పరిస్థితి లేనందున కుటుంబ సభ్యులు ఆసుపత్రి నుంచి ఇంటికి తీసుకు వచ్చేశారు. శ్రీనుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. శ్రీను పరిస్థితి తెలుసుకొని గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు తన వంతు సహాయంగా కుటుంబానికి కొంత నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ ఎవరైనా దాతలు ముందుకు రావాలని ఈ కుటుంబానికి చేయూత ఇవ్వాలని కోరారు.



సాయం అందజేస్తున్న గుమ్మిలేరు సర్పంచ్ రాంబాబు

ఉత్తమ సేవలకు అవార్డుల అందజేత



ఉత్తమ అవార్డు అందుకుంటున్న కొత్తపేట తహశీల్దార్ రాంబాబు

ప్రజాశక్తి - యంత్రాంగం

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడలో ఉత్తమ సేవలకు పలువురికి అవార్డులు అందజేశారు. వివరాలు ఇవి..

కొత్తపేట: మండల తహశీల్దార్ యడ్ల రాంబాబుకు ఉత్తమ అధికారిగా రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయవాడలో శనివారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ చేతులమీదుగా ఉత్తమ ఎన్నికల నిర్వహణ అధికారిగా తహశీల్దార్ రాంబాబు ప్రశంసా పత్రం మెమెంటో అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు తహసిల్దార్ రాంబాబు కు అభినందనలు తెలియజేశారు. **కపిలేశ్వరపురం:** వాకతిప్ప గ్రామ విఆర్‌ఒగా విధులు నిర్వహిస్తున్న గన్నవరపు ఉమామహేశ్వరరావు కు శనివారం విజయవాడలో బెస్ట్ అవార్డు అందుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిఎల్‌ఒగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ అవార్డు ను ఎంపిక చేసినట్టు తెలిపారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సిఎస్ విజయానంద్ చేతుల మీదుగా విఆర్ఒ ఉమామహేశ్వరరావుకు ఈ అవార్డును అందజేశారు. తహశీల్దార్ పి.చిన్నారావు తదితరులు ఉమామహేశ్వరరావును అభినందించారు.



అవార్డు అందుకుంటున్న వాకతిప్ప విఆర్ఒ ఉమామహేశ్వరరావు



విరాళం అందజేస్తున్న పాపారావు

వెంకన్న బ్రహ్మోత్సవాలకు రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చింతలూరు వెంకన్న బ్రహ్మోత్సవాల నిర్వహణలో ఒకరోజు అన్నదానం ఖర్చు సుమారు రూ.1,01,116 ఆలమూరుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, మురళీకష్ణ సంస్థల అధినేత, నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు శనివారం విరాళంగా అందించారు. దీంతో పాపారావుకు శ్రీవెంకటేశ్వర స్వామి వారి సేవకులు కతజ్ఞతలు తెలిపి, అభినందించారు.

బాల బాలాజీ స్వామి ఆదాయం రూ.2.67 లక్షలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానమునకు వివిధ విభాగాల ద్వారా శనివారం రూ.2,67,107 ఆదాయం సమకూరిందని ఆలయ సహాయ కమిషనర్ ఎం సత్యనారాయణ రాజు తెలిపారు. నాలుగు వేల మంది భక్తులు స్వామివారిని దర్శనం చేసుకోగా 2,700 మంది అన్న ప్రసాదం స్వీకరించారు అన్నారు.

మందేశ్వర స్వామి ఆదాయం రూ.1.75 లక్ష

కొత్తపేట: మందపల్లి గ్రామంలో శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం తైలాభిషేకములు ద్వారా రూ. 1,49,140, అన్న ప్రసాదం విరాళాలుగా రూ. 25,131 మొత్తం వెరసి రూ.1,74,271 ఆదాయం వచ్చిందని ఉపకమిషనర్, ఇఒ నల్లం సూర్య చక్రధర రావు ప్రకటనలో తెలిపారు



సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న విద్యార్థులతో జివి.రావు తదితరులు

'మోడరన్'లో ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలో మోడరన్ హైస్కూల్ నందు శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్, గణిత, సాంఘిక శాస్త్ర నమూనాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రతి ప్రాజెక్టును విద్యార్థులు సందర్శకులకు చక్కగా వివరించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించడానికి ప్రతి సంవత్సరం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య మోడరన్ హైస్కూల్ యానివర్సరీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మోడరన్ అధినేత లయిన్ డాక్టర్ జివి.రావు, డిగ్రీ ప్రిన్సిపల్ పి వెంకటేశ్వర్లు, హైస్కూల్ హెచ్‌ఎం ఎం. చిట్టిబాబు, డిగ్రీ అకడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి,సీనియర్ తెలుగు పండిట్ ఏవీఎస్ ప్రసాద్ బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో హైస్కూల్ కోఆర్డినేటర్ వై రాజు, హైస్కూల్ స్టాప్ పాల్గొన్నారు.

9న రామచంద్రపురంలో సైన్స్ ఎగ్జిబిషన్

అంతర్జాతీయ మహిళల, బాలికల సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని, రేవతి సైన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9న సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు రేవతి సైన్స్ ఫౌండేషన్ అధ్యక్షులు కె.కష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా ఉపాధ్యాయులు, పాఠశాల స్థాయి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయి వరకు చదువుకొనే విద్యార్థినులకు ఫిబ్రవరి 9న రామచంద్రపురంలో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి వివిధ కేటగిరీల వారీగా నగదు బహుమతితో పాటు, పుస్తకాలు, సైన్స్‌కిట్స్ అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పాల్గొనేవారు వివరాలను జనవరి 31వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు రేవతి సైన్స్ ఫౌండేషన్ అధ్యక్షులు కె. శ్రీకష్ణ సాయి సెల్ నెంబర్: 9866130320 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రవేశము రుసుము లేదన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు సంబంధించిన మేనేజమెంట్ అన్ని విద్యాసంస్థల విద్యార్థినులు ఈ కార్యక్రమం లో వైజ్ఞానిక దక్పథం, శాస్త్రీయ ఆలోచనలు, సైన్స్ పట్ల అభిరుచి ఆసక్తి పెంచుట కొరకు గత 8 సంవత్సరాల నుండి రేవతి సైన్స్ ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, రేవతి సైన్స్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ సి కవిత, ఫౌండేషన్ అధ్యక్షులు కె.శ్రీ కృష్ణ సాయి తెలిపారు.

రాజ్యాంగంపై వ్యాసరచన, క్విజ్ పోటీల నిర్వహణ

ప్రజాశక్తి - అమలాపురం

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు భారత రాజ్యాంగంపై వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించినట్లు కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన క్విజ్ పేపర్లను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు ఈ రెండు పోటీలలో ప్రతిభ సృజనాత్మకతను కనపరిచి ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు. డిఇఒ షేక్ సలీం బాషా మాట్లా డుతూ వివిధ పాఠశాలలకు చెందిన 132 మంది క్విజ్ పోటీలకు 22 మంది విద్యార్థులు వ్యాసరచన పోటీలకు హాజరయ్యార న్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ హనుమంతరావు, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బివివి.సుబ్రహ్మణ్యం, జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ పివి.బ్రహ్మానందం, క్విజ్ మాస్టర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాత్రికులతో కిక్కిరిసిన వాడపల్లి


ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం శనివారం యాత్రికులతో కిక్కిరిసింది. వేకువ జాము నుండే యాత్రికులు క్యూ లైన్ లో బారులు తీరారు. సుప్రభాత సేవ అనంతరం యాత్రికులకు దర్శనం కల్పించారు. రాత్రి 9 గంటల వరకు యాత్రికుల రద్దీ కొనసాగింది. సుమారు 70 వేలు పైబడి స్వామివారిని దర్శించుకున్నారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి పర్యవేక్షించారు. ఎస్ఐ ఎస్.రాము ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు .

మాచరలో సామాజిక తనిఖీ గ్రామసభ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మాచర ఉన్నత పాఠశాలలో శనివారం సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు. సామాజిక తనిఖీ లో డిఆర్‌పి ఎన్.గోపి పాఠశాలలో అమలవుతున్న సమగ్ర శిక్ష కార్యక్రమాలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణ పాఠశాల రికార్డులు ఉపాధ్యాయుల పనితీరు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం ఎస్.రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ గ్రామసభలో ఎన్. గోపి మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన సామాజిక తనిఖీ లో మధ్యాహ్న భోజన తయారీకి వంటశాల, విద్యార్థులకు ప్రత్యేక భోజనశాల అవసరాన్ని గుర్తించినట్లు తెలిపారు. అలాగే పాఠశాల లో వ్యాయామోపాధ్యాయుని పోస్టు ఖాళీ ఉండడంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నట్లు గుర్తించామన్నారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సామాజిక తనిఖీ ఎస్ఆర్‌పి వి.కనకారావు, గ్రామ ఉపసర్పంచ్ అడపా సత్యవేణి బాబ్జి, ఎస్ఎంసి ఛైర్మన్ కొండిశెట్టి భీమేశ్వరావు, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు

'లక్ష డప్పుల - గుండె చప్పుడు' విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఎస్‌సి వర్గీకరణ కోరుతూ హైదరాబాద్‌లో తలపెట్టిన లక్ష డప్పుల-గుండెచప్పుడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక తిళ్లమ్మ చెరువు పేటలో శనివారం ఎంఆర్‌పిఎస్ నాయకుడు ఖండవిల్లి ఏలీయా అధ్యక్షతన మాదిగ, మాదిగ అనుబంధ కులాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు సవరపు భైరవ మూర్తి పాల్గొని మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ మందా కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పుల-గుండెచప్పుడు కార్యక్రమానికి రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో యువత తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో టిడిపి హెచ్ ఆర్ డి సభ్యుడు నేదునూరి వీర్రాజు, ఆకుమర్తి సాయి కృష్ణ, చెట్ల దుర్గారావు, బొమ్మి రామకృష్ణ, బడుగు సాయి బాబు, సత్తాల సంపాదరావు లతో పాటు, మాదిగ నాయకులు పాల్గొన్నారు.

రహదారుల భద్రతపై అవగాహన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర సిద్ధార్థ కళాశాలలో శనివారం వాహనాల రహదారుల భద్రతపై ఎస్ఐ .డి.రవికుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఎస్ఐ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు వాహనాలు నడుపుతూ సెల్ ఫోన్ తో డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాల రికార్డులు సక్రమంగా ఉండాలని, వాహనాల నడిపే వారికి లైసెన్స్ లు కలిగి ఉండాలని వివరించారు .

ఎంపీ అప్పలనాయుడుకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - కొత్తపేట

వాడపల్లి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న అనంతరం వాడపాలెంలో స్థానిక ఎంఎల్‌ఎ గృహానికి విచ్చేసిన విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుకు ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు ఘన స్వాగతం పలికారు. ఆయన స్వగృహంలో అప్పలనాయుడును దుశ్శాలువాలతో సత్యానందరావు సత్కరించారు.



ఉపాధ్యాయుల ఉద్దేశించి మాట్లాడుతున్న ఆర్‌జెడి జి.నాగమణి

ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా ఉండాలి

ప్రజాశక్తి - కాట్రేనికోన

ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా ఉన్నప్పుడే మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా బోధన చేయగలరని పాఠశాల విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి.నాగమణి అన్నారు. . మండలంలోని చెయ్యేరు శ్రీనివాస ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎఫ్ఎల్ఎన్ ఎనిమిదవ దశ శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి విద్యార్థికి చదవడం రాయడం రావాలని గణితంలో చతుర్విధ ప్రక్రియలపై పట్టు ఉండాలని ఆమె సూచించారు. ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ(ఎఫ్ ఎల్ ఎన్) విద్యాబోధనలో నూతన ఒరవడి సష్టిస్తుందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా మాట్లాడుతూ ఉపాధ్యాయుడు విద్యార్థుల స్థాయి ఆధారంగా విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థుల అభ్యసనా స్థాయి పెరుగుతుందన్నారు. డైట్ అధ్యాపకురాలు కె..కళావతి, ట్రైనింగ్ సెంటర్ కోఆర్డినేటర్, సమగ్ర శిక్షా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి. రాంబాబు, ఎంఇఒ వైవివి.సత్యనారాయ ప్రసంగించారు. ఈ సందర్భంగా టిఎల్‌ఎం లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు జ్ఞాపకలను అందజేశారు. ఆర్‌జెడి జి.నాగమణి, డిఇఒ డాక్టర్ షేక్ సలీం బాషాలు టిఎల్‌ఎం మేళ సందర్శించి ఉపాధ్యాయుల వినూత్న ఆలోచనలను ప్రశంసించారు. సమావేశంలో కోనసీమ జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు, డీఆర్పీలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని పలు వార్డుల్లో 15 వ ఆర్థిక సంఘం ద్వారా మంజూరైన అభివద్ధి పనులకు మున్సిపల్ ఛైర్మన్ గాధంశెట్టి శ్రీదేవి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. తదనంతరం మోడరన్ కళాశాల వీధిలో నిర్మాణ దశలో ఉన్న రోడ్డు పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు సూర్యనగర్ లో కైలాస భూమికి రోడ్డు వేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాయుడు, మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం, డిఇ జి.శ్రీకాంత్, వార్డుల కౌన్సిలర్లు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు పిలుపు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మతోన్మాద పాలకుల నుంచి రాజ్యాంగాన్ని పరి రక్షించుకునేందుకు మానవ వాదులంతా ముందుకు రావాలని అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ పిలుపునిచ్చింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక అంబేద్కర్ కన్వెన్షన్ హాలు నందు వడ్డీ నాశగేశ్వరరావు అధ్యక్షతన"రాజ్యాంగాన్ని రక్షించుకుందాం" పై జరిగిన సదస్సులో పాలు ప్రజా సంఘాల నాస్కులు పాల్గొని మాట్లాడారు. .ఈ కార్యక్రమానికి ముందు అంబేద్కర్ విగ్రహనికి కొంకి రాజామణి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్ర్యమంలో ఎం.ఆశీర్వాదం, డాక్టర్ పుల్లెపు వెంకటేశ్వర రావు, నిపల్లి సత్యనారాయణ, దాసరి సత్యనారాయణ, బుడితి నాగేశ్వర రావు, సబ్బతి సత్యనారాయణ, నందికి ధన రాజు, గిడ్ల వీర ప్రసాద్, కాశి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.